విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, డిసెంబర్ 22 : మరమ్మతుల కారణంగా 11 కె.వి.వెంకటాద్రి ఫీడర్ పరిధిలోని 33/11 కె.వి.జీడిమెట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని జీడిమెట్ల ఏఈ పి.ప్రసున్న ఆదివారం తెలిపారు. వెంకటాద్రి నగర్, చివరి బస్‌స్టాప్ , రమవత్ స్కూల్ పరిధిలో సూచించిన సమయాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చొరవ చూపాలి

మియాపూర్ , డిసెంబర్ 22 : హైదర్‌నగర్ డివిజన్‌లోని హైదర్‌నగర్ వద్ద జాతీయ రహదారిపై పాదచారుల భద్రత కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే గాంధీ చొరవ చూపాలని డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు సిందం శ్రీకాంత్ కోరారు. నిధులు మంజూరయ్యాయని, కార్యరూపం దాల్చలేదని , రహదారిని దాటుతూ 11 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోయరని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వంతెనను నిర్మించాలని శ్రీకాంత్ ఆదివారం కోరారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

మాదాపూర్ శిల్పారామంలో కొనసాగుతున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళాలో ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం టెక్సాస్ నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారులు పూజ, దిశా నియతి నృత్యరూపకంలో నర్తించారు. హైదరాబాద్ మహారాష్ట్రియన్ అసోసియేషన్ అంబరీశ్ లాహంకార ఆధ్వర్యంలో డోల్ తాషా (డ్రమ్స్) వాయించారు. సౌత్ సెంట్రల్ కల్చరల్ సెంటర్ తంజావూర్ నుంచి విచ్చేసిన కళాకారుల గారడీ గొంబే జానపద నృత్యం అలరించింది.

- కొండాపూర్

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న భగత్‌సింగ్‌నగర్ వాసులు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

కుత్బుల్లాపూర్ / జీడిమెట్ల, డిసెంబర్ 22 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లో ధోభీఘాట్‌ను పరిరక్షించాలని కోరుతూ.. కాలనీవాసులు ఆదివారం కాలనీవాసులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి ఎమ్మెల్యే వివేకానంద్ స్పందిస్తూ ధోభీఘాట్ ప్రజల సంపద అని, ఏ ఒక్కరి సొంతం కాదని, ఎంతటి వారైనా ఊపేక్షించే పరిస్థితి లేదని, స్థలాన్ని పరిరక్షించాలని సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.

● కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రాంతంలోని ముగ్గురు లబ్ధిదారులకు రూ.5.10 లక్షల ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన క్యాంపు కార్యాలయంలో అందించారు.

● హ్యూమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన క్యాంపు కార్యాలయంలో సర్వీస్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

● కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేద్కర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు సారా శివకుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కురుమ రాజేశ్‌ముదిరాజ్‌లతో పాటు ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

● గాజులరామారం డివిజన్ ప్రకాశం పంతులు నగర్‌లో ఉర్దూ ఘర్ షాదీ ఖాన వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఉర్దూ ఘర్ షాదీఖానను ప్రజల సౌకర్యార్థం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు.

మౌలిక సదుపాయల కల్పనకు కృషి

దుండిగల్ : మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, సంక్షేమసంఘాల నాయకులు శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిశారు. తమ బస్తీల్లో నెలకొన్న సమస్యలను వివరించి, మౌలిక సదుపాయల కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. వివిధ శుభకార్యాలకు హాజరు కావాలని పలు ప్రాంతాల ప్రజలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

అమిత్‌షా ను బర్తరఫ్ చేయాలి

అమిత్‌షా ను బర్తరఫ్ చేయాలని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జీడిమెట్ల బస్‌డిపో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల నాయకుడు దేవదానంతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు అంజయ్య, బి.సత్యం, సీఐటీయూ నాయకులు శ్రీను, తిమ్మప్ప, బాషా, మల్లారెడ్డి, దుర్గా నాయక్ పాల్గొన్నారు.

- జీడిమెట్ల

అల్లాపూర్, డిసెంబర్ 22 : ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన బీసీ సంఘాల ఉద్యమ నాయకుడు ఆర్.కృష్ణయ్యను అల్లాపూర్ డివిజన్ బీసీ నాయకులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణయ్య కలిసిన వారిలో గోనెల సుదర్శన్ ముదిరాజ్, నార్లపురం శ్రీనివాస్, సుంకన్న, దామోదర్‌నేత ఉన్నారు.

ఓయో రూమ్‌లు తొలగించాలి

సమస్యపై మాట్లాడుతున్న హెచ్ఐజీ కాలనీవాసులు

అల్లాపూర్,డిసెంబర్ 22 : నివాసాల నడుమ ఓయో రూమ్‌ల నిర్వహణతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని హెచ్ఐజీ కాలనీవాసులు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌ను కోరారు. ఈ విషయంపై ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల ఫిర్యాదుతో ఓయో నిర్వాహకులను పిలిచిపించి కార్పొరేటర్ వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. తమకు కొన్నిరోజులు గడువు కావాలని, నిర్ణీత గడువులోగా ఖాళీ చేస్తానని కాలనీవాసుల సమక్షంలో వారు నోట్ రాసి ఇచ్చినట్టు తెలిపారు. తమ సమస్యను వెంటనే పరిష్కరిండంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటపాటలతో చిన్నారుల సందడి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 22 : కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్‌లోని బబుల్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిని పాఠశాల కరస్పాండెంట్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. పాఠశాల దశలోనే చిన్నారుల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను గుర్తించడంతో పాటూ...ఆధునిక బోధన పద్ధతులతో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

సంక్రాంతిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో సత్యకల్యాణి అపార్ట్‌మెంట్ ఆవరణలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు నిర్వాహకులు కొమిరిశెట్టి సాయిబాబా, తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు దోహదపడయన్నారు. విజేతలను బహుమతులను అందించారు. కస్తూరి, శ్రీ దేవి, అంజలి, సాంబశివరావు, పట్టాభిరామ్, శ్రీనివాస్, అంకమ్మ, యూసుఫ్ పాల్గొన్నారు.

- మియాపూర్

వృద్ధురాలు అదృశ్యం

మూసాపేట, : వృద్ధురాలు అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఎచ్‌వో కె.ముత్తు తెలిపిన వివరాల ప్రకారం.. వివేకానందనగర్‌లో ఉంటున్న తిరుమల లలిత తల్లి సామవేదం తిరుమల లక్ష్మీ కుమారికి మతిస్థిమితం సరిగాలేదు. చికిత్స నిమిత్తం మూడు రోజుల క్రితం నగరానికి తీసుకువచ్చారు. 22న ఇంటి బయట కూర్చున్న ఆమె కనబడలేదు. చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 22 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.(కేజీ –రూపాయలలో..) టమాట 15, వంకాయ 35, బెండకాయ 45, పచ్చిమిర్చి 33, బజ్జి మిర్చి 22, కాకరకాయ 35, బీరకాయ 55, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 50, క్యారెట్ 28, కాలీఫ్లవర్ 25, దొండ 45, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్ రూట్ 43, క్యాప్సికం 50, ఆలుగడ్డ 25, కీరా 23, దోసకాయ 20, సొరకాయ 20, పొట్లకాయ (1) 22, కందగడ్డ 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 40, మామిడికాయ (1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 37, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 18 నుంచి 20, పచ్చి బఠాని 75, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200 గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 100, వెల్లుల్లి 360, చింతపండు 140, కరివేపాకు 100 ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను కేంద్రం తక్షణమే అరికట్టాలి

ర్యాలీలో పాల్గొన్న సంఘటన్ మంత్రి సురేందర్ సురానాజీ, లక్ష్మణ్‌రావు తదితరులు

కాచిగూడ : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం అరికట్టి, న్యాయం చేయాలని సంఘటన్ మంత్రి సురేందర్ సురానాజీ డిమాండ్ చేశారు. తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో మారణహోమాన్ని ఖండిస్తూ ఆదివారం ర్యాలీ తీశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన సంఘటన్ ప్రతినిధులు కాచిగూడ శ్యామ్‌బాబా మందిర్ నుంచి వీర్‌సావర్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని రక్షించడానికి మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బంగ్లాదేశ్‌లో నివసిస్తున్న హిందూవులపై ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. దీంతో బంగ్లాదేశ్‌లోని హిందువులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌కుమార్, శ్రీనివాస్ గుప్తా, రాఘవకుమార్, భవాని, కిరణ్, ప్రియాచారి, దీక్షిత్, నరేశ్, వినయ్, తివారీ, మనోజ్, తరంజీత్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జేఎన్‌టీయూహెచ్‌లో క్రిస్మస్ వేడుకల్లో వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ వసుమతి, దిలీప్, విద్యార్థులు

వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 22 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ జీవీ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫారిన్ రిలేషన్స్ వసుమతి, స్పోర్ట్స్ సెక్రటరీ దిలీప్, ప్రొఫెసర్లు ఉజ్వలరేఖ, సాహు చత్రపతి, యం.పద్మావతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. వర్సిటీలో కులమతాల కతీతంగా ప్రతీయేటా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడుకల్లో.. కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, డిసెంబర్ 22 : చర్చిగాగిల్లాపూర్‌లోని సెయింట్ ఇగ్నటస్ చర్చ్ ప్రాంగణంలో క్రైస్తవ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు రంజిత్‌రెడ్డి, జైరాజ్‌రెడ్డి, స్లీవారెడ్డి, శ్రీకర్, సతీశ్, ప్రణీత్, పాస్టర్లు బెంజామిన్, గాబ్రియేల్ పాల్గొన్నారు.

'ఆగమ భారతం' పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి,డిసెంబర్ 22 : ప్రముఖ నృత్య గురువు, పద్మభూషణ్ స్వప్న సుందరి రచించిన ' ఆగమ భారతం' పుస్తకావిష్కరణ సభ సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్, పరంపర డ్యాన్స్ మ్యూజిక్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఆగమ భారతం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేయేష్ రంజన్ మాట్లాడుతూ ఆగమ భారతంలో భారతదేశపు పురాతన ఆలయ నృత్య, సంగీత వ్యవస్థకు విశిష్ట స్థానం ఉందన్నారు. సాంస్కృతిక చరిత్రపై స్వప్న సుందరి కఠోర పరిశోధన చేసి ఆలయాల నృత్య ప్రయాణాన్ని పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో మరిన్నీ పరిశోధనలు చేసి పుస్తకాలు రచించాలని ఆయన ఆకాంక్షించారు. చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ మాట్లాడుతూ స్వప్న సుందరి ఆగమ శాస్త్రంలో విద్యాపరమైన విలువలను ఆలయ నృత్య సంప్రదాయాలను తెలియజేశారని పేర్కొన్నారు. ఈ పుస్త కం అందరికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ డైరెక్టర్ పద్మకళ్యాణి పాల్గొన్నారు.

వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

ఆపత్కాలంలో ఆర్థిక చేయూత

గోల్నాక కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 22 : పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 23 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.7.54 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందజేస్తున్నామన్నారు. తమ కార్యాలయం సిబ్బంది సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, డిసెంబర్ 22: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ఆదివారం వేదపండితుల మంత్రోచ్చరలణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారికి తేనె, ఆవు పాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

25న హోమియో వైద్య శిబిరం

ఘట్‌కేసర్ రూరల్ : ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాల్‌లో 25న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్టు అధ్యక్షుడు వై.సుందర్‌రావు తెలిపారు. సీనియర్ హోమియో కన్సల్టెంట్ డాక్టర్ మాణిక్యప్రభు సహకారంతో ర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కిడ్నీ, థైరాయిడ్, లివర్, షుగర్ వ్యాధులతో పాటు మానసిక, సైనస్, ఎలర్జీ, సోరియాసిస్, కీళ్ల నొప్పుల వ్యాధులకు ఉచితంగా హోమియో మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ట్రస్టు ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్(93910 93876)ను సంప్రదించాలని కోరారు.

PUBLIC/CAUTION NOTICE

The general public is hereby informed that My Client Mr. MOHAMMED MUSTAFA S/o. Mr. MOHAMMED AZEEMUDDIN, aged 32 years, R/o. H.No. 14-1-129/27/54, Padmavathi Nagar, Allapur, Hyderabad-500018, T.G. have entered into an Agreement Of Sale for the purchase of a property of House bearing No. 2-42/1 (PTI No. 1119907858), admeasuring 100.0 square yards or equivalent to 84.0 square meters, along with built-up area of 200 square feet, on Part of Plot No. 212, in Survey Nos. 5, 6, 7, 8, 9, 10, 13 & 16, Situated at KOTHAGUDA VILLAGE, Serilingampally Mandal & Under GHMC Serilingampally Circle, Ranga Reddy District, T.G. from its owners (1) Mr. MEHBOOB KHAN S/o. LATE. AZAM KHAN, aged 49 years, Occupation: Employee, (2) Mr. MOHAMMED AJAZ KHAN S/o. LATE. AZAM KHAN, aged 45 years, Occupation: Pvt. Employee, (3) Mr. MOHAMMED MUSTAFA KHAN S/o. LATE. AZAM KHAN, aged 40 years, Occupation: Pvt. Employee, All are R/o. Plot No. 48/A, House No. 3-40/1, Street No. 3, Adithya Nagar, New Hafeezpet, Hyderabad - 500049, T.G. My Client has already paid a sum of rupees towards advance. If anybody is having any objection, right, title, dispute, interest, share or claim in the said property, they may contact the undersigned within (7) seven days from the date of publication along with all original documents/papers in support of their claim. Failing which, My Client shall proceed to complete the sale transaction and any objections, claims or disputes shall not be entertained.

Sd/- **SHAIK FAIYAZ AHMED,**
Advocate
Office @ H. No.8-4-544/S/18, Sultan Nagar, Erragadda, Hyd-18,
Contact No. 8328005541.